Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 200
సంచిక : 308
పేజీలు : 4

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

గురువారం, జులై 23, 2026



## రాహుల్ అరెస్ట్‌పై కాంగ్రెస్ నేతల ధర్నా

**టీ మీడియా, జులై 22 పెబ్బేరు:**వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ లోని సుభాష్ చౌరస్తాలో నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీకి నిరసనగా ఎఐసిసి (ఎఐసిసి) అగ్రనేత రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును ఖండిస్తూ వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

4లో

# టీజీ రెడ్కో డీఈ ఇంట్లో ఏసీబీ సోదాలు

**- అక్రమ ఆస్తుల**

### చిట్టా 100 కోట్లకు పైనే!



**టి మీడియా , జులై 22 , హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణలో అవినీతి అధికారులపై అవినీతి నిరోధక శాఖ ప్రత్యేక ఫోకస్ పెట్టింది. గత ఏడాది కాలంగా ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఏసీబీ, వరుస దాడుల చేస్తోంది. ఈ క్రమంలో భారీ మొత్తంలో అక్రమ సొత్తు వివరాలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా పలువురు అధికారులపై నమోదైన అక్రమాస్తుల కేసులు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఏసీబీ తనిఖీలు చేపట్టిన అనేక ప్రాంతాల్లో అవినీతి అధికారుల అక్రమ ఆస్తుల చిట్టా 100 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఇటీవల కాలంలో భారీగా అక్రమాస్తులు కూడబెట్టిన ఇంజనీరింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖలకు చెందిన అధికారులపై దాడులు నిర్వహించి, కోట్లాది రూపాయల ఆస్తులను వెలికితీస్తూ వస్తోంది. ఇవాళ ఉదయం నుంచి రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డీఈ ముత్యం వెంకటరమణ ఇళ్లు, కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు చేస్తోంది. భారీగా నగదు, అక్రమ ఆస్తులను గుర్తించారు.

**పది ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు**

డీఈ ముత్యం వెంకటరమణ ఇళ్లు, కార్యాలయాల్లో సోదాల్లో నగదు, డైమండ్స్, బంగారు, వెండి ఆభరణాలతో పాటు కమర్షియల్ బిల్డింగ్స్?, నాలుగు రెసిడెన్షియల్ ప్లాట్లను గుర్తించారు. వెంకటరమణ భార్య పేరిట రెసిడెన్సిషన్? అపార్టుమెంట్ నిర్మాణాలను గుర్తించారు. ఉదయం నుంచి మొత్తంగా 10 ప్రాంతాల్లో సోదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్?, ఖమ్మం జిల్లాల్లో ఏసీబీ బృందాలు తనిఖీలు చేస్తున్నాయి.

**విలువైన ఫర్నీచర్, వస్తువులు**

ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీఖాన్ ఆధ్వర్యంలో సోదాలు జరుగుతున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి బ్యాంకు ఖాతాలు, భూపత్రాలపై ఆరాతీస్తున్నారు. డీఈ ఇంట్లో గుర్తించిన విలువైన ఫర్నీచర్, వస్తువులు విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నట్లు భావిస్తున్నారు. ఇప్పటివరకు డీఈ వెంకటరమణకు చెందిన నివాసాల్లో చేసిన సోదాల్లో ప్లాట్లు, కమర్షియల్

4లో



## గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారితో

# ఖమ్మం అభివృద్ధి

**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**-ఆగస్టు 1 నుంచి ఖమ్మం నగర ట్రాఫిక్‌కు భారీ ఉపశమనం**

**టీ మీడియా, జులై 22, ఖమ్మం:**గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి పూర్తయితే ఖమ్మం జిల్లా అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని, ఆగస్టు 1 నుంచి ఖమ్మం, వైరా, సత్తుపల్లి ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య గణనీయంగా తగ్గుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి దంసలాపురం వద్ద గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి అసలు ప్రణాళికలో దంసలాపురం వద్ద ఎగ్జిట్ లేకపోయినా, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని దంసలాపురం, కల్లూరు, సత్తుపల్లి వద్ద ప్రత్యేక ఎగ్జిట్లు తీసుకొచ్చామని తెలిపారు. దంసలాపురం ఎగ్జిట్ రైల్వే వంతెన ఆధారంగా నిర్మించబడిందన్నారు.ఆగస్టు 1వ తేదీ నుంచి ఈ రహదారిపై వాహనాల రాకపోకలు ప్రారంభమైతే ఖమ్మం, వైరా, సత్తుపల్లి ప్రధాన పట్టణాల్లో ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి వైపు వెళ్లే దాదాపు 90 శాతం వాహనాలు ఈ జాతీయ రహదారినే వినియోగిస్తాయని తెలిపారు. ప్రజలకు ఈ విషయంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.అమరావతి నుంచి భద్రాచలం మీదుగా జగదల్‌పూర్ వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి ప్రతిపాదన ఉందని తెలిపారు. మణుగూరు నుంచి ఏటూరునాగారం మీదుగా నాగపూర్ వెళ్లే జాతీయ రహదారి కూడా రానుందని చెప్పారు. కరీంనగర్-- వరంగల్ నుంచి అమరావతికి వెళ్లే రహదారి పనులు కొనసాగుతున్నాయని, భూసేకరణ సమస్యలు ఉన్న ప్రాంతాల్లో మాత్రమే ఆలస్యం జరుగుతోందన్నారు.ఖమ్మం--అశ్వారావుపేట రహదారిని జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్ఏఐ)కి అప్పగించామని, నాలుగు లైన్ల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందని, వెంటనే డీపీఆర్ సిద్ధం చేసి కేంద్రానికి పంపాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు,

4లో

# స్త్రీ నిధి రుణాల రికవరీకి ప్రత్యేక కార్యాచరణ

**-జిల్లా కలెక్టర్ అంకిత్**

**టీ మీడియా, జులై 22, పాల్వంచ:**జిల్లాలో స్త్రీ నిధి రుణాల రికవరీని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, వచ్చే రెండు నెలల్లో కనీసం 60 శాతం రికవరీ సాధించేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు.బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి స్త్రీ నిధి సమీక్ష కమిటీ సమావేశంలో స్త్రీ నిధి డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ) ప్రాజెక్టు డైరెక్టర్ విద్యాచందనతో కలిసి జిల్లాలో స్త్రీ నిధి రుణాల రికవరీ, పెండింగ్ బకాయిలు, మండలాల వారీ పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ

4లో



## ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా

## మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

**చీమలపాడు,పాటిమీద గుంపులో విస్తృత పర్యటన..**

**టీ మీడియా,జులై 22,సింగరేణి(కారేపల్లి):**ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ అండగా నిలుస్తున్న వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ బుధవారం మండల పరిధిలోని చీమలపాడు,పాటిమీద గుంపు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు.గ్రామాల్లో స్థానికులు మాజీ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ,

4లో

# ఐరోపాలో ఉద్యోగాల పేరుతో మోసం

**- సౌజన్య - శ్రీనివాస్ దంపతుల అరెస్టు**

**టి మీడియా , జులై 22 , మాచవరం :** ఐరోపా దేశాల్లో ఉద్యోగాల పేరుతో పెద్ద ఎత్తున నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేసిన ఫ్లయింగ్ బోర్డర్స్ నిర్వాహకులను పోలీసులు అరెస్టు చేశారు. దాదాపు 750 మంది నుంచి రూ. 11.46 కోట్ల మేర డబ్బు తీసుకుని ఎటువంటి కొలువులు చూపించకుండా మోసం చేసిన వ్యవహారంపై నగరంలోని మాచవరం, సైబర్ క్రైమ్, సింగ్‌నగర్ స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయి.

**రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి**

గత కొన్ని రోజులుగా సంస్థ నిర్వాహకులు సౌజన్య, శ్రీనివాస్ దంపతులు పరారీలో ఉన్నారు. వీరిని వలపన్ని హైదరాబాద్‌లో విజయవాడ పోలీసులు అదుపులోకి





తీసుకున్నారు. బుధవారం కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉంది. ఎన్నో ఆశలు కల్పించి నిరుద్యోగుల నుంచి వసూలు చేసిన సొమ్మును నిర్వాహకులు రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టారు. దంపతులు ఇద్దరూ తమ పేర్లతో భూములు కొనుగోలు చేశారు. 2024 నుంచి 2026 వరకు రెండేళ్ల వ్యవధిలోనే వీటిని కొన్నారు. ఓ రియల్ ఎస్టేట్‌కు చెందిన వెంచర్‌లో కంకిపాడులో 183.36 చ.గ, 238.99 చ.గ విస్తీర్ణం గల ప్లాట్లను శ్రీనివాస్ పేరున రిజిస్టర్ అయినట్లు గుర్తించారు. సౌజన్య పేరిట కంకిపాడులోని లేఅవుట్‌లో 281.13 చ.గ ప్లాట్ కొన్నారు. అన్ని ప్లాట్ల లావాదేవీల విలువ రూ. 1.42 కోట్లుగా తేలింది. ఇంకా ఎక్కడెక్కడ కొనుగోలు చేశారన్న దానిపై పరిశీలిస్తున్నారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి వివరాలు తీసుకుంటున్నారు.

**దంపతులు ఇద్దరూ డైరెక్టర్లుగా**

ఫ్లయింగ్ బోర్డర్స్ కన్సెల్టెన్సీతో తనకు సంబంధం లేదని పోలీసుల విచారణలో శ్రీనివాస్ తప్పించుకోజూశాడు. దానిని కేవలం తన భార్య మాత్రమే పర్యవేక్షిస్తుందని నమ్మించే ప్రయత్నం చేశాడు. అయితే జీఎస్టీ పత్రాలను బయటకు తీస్తే అసలు విషయం బయట

4లో



## యూ లిప్ యాప్ ను వినియోగించుకోండి.

**-ఎం వి ఐ. బండారు చల్లారావు**

**టీ.మీడియా,జూలై22.,చింతూరు:**యులిప్ యాప్ ను వినియోగించుకోవాలని మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ బండారు చల్లారావు లారీ ఓనర్లకు,డ్రైవర్లకు తన కార్యాలయంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మల్టీ మోడల్ కనెక్టివిటీ కోసం పి యం గతి శక్తి విజన్ కింద, ఆంధ్రప్రదేశ్ రవాణా అనుసంధానం బ్యాకెండ్‌లో యులిప్ ను ఉపయోగించుకోవటం ద్వారా అసంఘటిత లాజిస్టిక్స్ రంగంలో పారదర్శకతను, దృశ్యమానతను పెంపొందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని పేర్కొన్నారు. ఈ యాప్ ను ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలను గురించి వివరిస్తూ లాజిస్టిక్స్ డాటాను సురక్షితమైన యాక్సిస్ అందించడం ద్వారా రవాణాదారులు, ఫ్లీట్ ఆపరేటర్లు, లాజిస్టిక్స్ కంపెనీలకు ఉద్దేశించబడ్డాయన్నారు.యూలిప్ యాప్ ద్వారా డిజిటల్ డాక్యుమెంట్ వెరిఫికేషన్, వాహన పత్రాల వేగవంతమైన ధ్రువీకరణ, పేపర్ రహిత డ్రైవర్ ఆన్ బోర్డింగ్, మాన్యువల్ పేపర్ వర్క్ ను తగ్గిస్తుందన్నారుయలిప్ ద్వారా ఏకీకృత మల్టీ మోడల్ డాటా ఉపయోగించుకోవచ్చు అని దీనివల్ల మెరుగైన ప్రణాళిక కోసం, ఒకే ఇంటర్ పేస్ ద్వారా రోడ్డు, రైలు, విమానం ఇతర రవాణా విధానాల్లోని సమాచారాన్ని తెలుసుకోవచ్చన్నారు. డాక్యుమెంటేషన్, ఈ కే వై సి రవాణా ధ్రువీకరణ పత్రము, ఇతర అవసరాలను సులభ తరం చేస్తుందన్నారు. విలువ ఆధారిత సేవలు (వ్యాల్యూ యాడెడ్ ) గూర్చి వివరిస్తూ వెహికల్ ఫైనాన్స్, భీమా క్లైమింగ్, ప్రాసెసింగ్, గేట్ ఆటోమేషన్, డిజిటల్ చెల్లింపులు ప్రక్రియకు సపోర్ట్ చేస్తుందన్నారు. ఎన్నో ఉపయోగాలున్న యాప్ ను అందరూ రిజిస్టర్ చేసుకొని వినియోగించుకోవాల్సిందిగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అవగాహన కల్పించారు.



## దాశరథి పోరాటం స్ఫూర్తి దాయకం

**-గుగులోత్ రవి నాయక్**

**టిమీడియా,జులై22, కురవి:**తెలంగాణ ప్రజాకవి దాశరథి కృష్ణమాచార్యులు నిజాంను ఎదురించిన పోరాట పటిమను, తన గళాన్ని, కలాన్ని తెలంగాణకు దారపోసిన వారి త్యాగాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని బిఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవి నాయక్ అన్నారు. బుధవారం కురవి మండల కేంద్రం నాగార్జునవిద్యాలయంలో దాశరథి జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా రవినాయక్ మాట్లాడుతూ నిజాం నిరాంకుశత్వాన్ని నిరసించిన దీశాలి దాశరథి అని అన్నారు.నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ ఆంధ్ర మహాసభల్లో చురుకైన పాత్ర పోషిస్తూ చెరసాలను సైతం చిరునవ్వుతో స్వీకరించిన తొలిదశ తెలంగాణ ఉద్యమ ధీరుడు అని కొనియాడారు.కార్యక్రమం లో నాగార్జున విద్యాలయం ప్రిన్సిపాల్ రవి, సామాజిక ఉద్యమకారులు పాత్రికేయ మిత్రులు పెద్దబోయిన శ్రీశైలం యాదవ్ , బిఆర్ఎస్ యూత్ మండల నాయకులు బానోత్ రఘు, డోర్నకల్ నియోజకవర్గ బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ పేర్ల గణేష్, కొల్లూరి గణేష్, వెంకన్న, రమణ, ఉపాధ్యాయులు ,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ˜దిన కర్మ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి



**టీ మీడియా, జులై 22 పెబ్బేరు**: పట్టణానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కీ శే బోయ బలరామ్ నాయుడు దశ దిశ దిన కర్మ కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ పట్టణ పార్టీ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రే సామి ఎద్దుల విజయ్ సాయినాథ్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ విశ్వరూపం కౌన్సిలర్స్ శంకర్ నాయుడు మన్నెం శివ ప్రసాద్ రెడ్డి నాయకులు రాజశేఖర్ సోషల్ మీడియా వడ్డె రమేష్ వీరస్వామి నాయుడు పాతపల్లి గోవిందు కే మాణిక్యం భారతి మాజీ వార్డ్ నెంబర్ వేణు జోహేబ్ హుస్సేన్ సర్పంచ్ చైతన్య భారతి బాలస్వామి రమేష్ వేణు అఖిల్ గోవిందు నాయుడు పాల్గొన్నారు.

# వినాయకపురం పీహెచ్‌సీ లో డీఎంహెచ్‌వో తనిఖీ..

### నిబంధనలు పాటించని ల్యాబ్‌లపై చర్యలు



**టీ మీడియా, జులై,22 అశ్వరావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ తుకారాం రాథోడ్ బుధవారం అశ్వరావుపేట మండలం వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అశ్వరావుపేట, దమ్మపేట మండలాల్లో ప్రైవేట్ రక్త పరీక్ష కేంద్రాలు (ల్యాబ్‌లు) నిర్వహిస్తున్న ఇన్‌చార్జ్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించి, వైద్య శాఖ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

సమావేశంలో డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ప్రతి రక్త పరీక్ష కేంద్రానికి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్, ఫైర్ సేఫ్టీ, బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ (బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్), కాలుష్య నియంత్రణ (పొల్యూషన్) సర్టిఫికెట్లు ఉండాలని ఆదేశించారు. అలాగే గుర్తింపు పొందిన ఎంబీబీఎస్ వైద్యుడి సలహా మేరకే పరీక్షలు నిర్వహించాలని సూచించారు.ల్యాబ్‌లలో పనిచేసే సిబ్బంది సంబంధిత శిక్షణ పొంది అర్హత కలిగి ఉండాలని, పరీక్షలకు ఉపయోగించే రీజెంట్లు గడువు తేదీ (ఎక్స్‌పైరీ)లోపే ఉండాలని స్పష్టం చేశారు. మలేరియా, డెంగీ వంటి వ్యాధుల పాజిటివ్ కేసుల వివరాలను వెంటనే సంబంధిత వైద్యాధికారులకు అందించాలని ఆదేశించారు.గిరిజన సమీకృత సంస్థ (ఐటీడీఏ) ప్రాజెక్టు అధికారి నిర్ణయించిన పరీక్షల రుసుములకే పరిమితమై ప్రజల నుంచి వసూలు చేయాలని, అధిక ఫీజులు వసూలు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని హెచ్చరించారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ రాందాస్, డాక్టర్ నౌసిన్ మాట్లాడుతూ అన్ని ల్యాబ్ నిర్వాహకులు వైద్య శాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా పరీక్షలు నిర్వహించాలని, పూర్తి వైద్య పరీక్షలు చేయకుండా సొంతంగా చికిత్సలు అందించడం చట్టవిరుద్ధమని తెలిపారు.ఈ సమావేశంలో రెండు మండలాల ప్రైవేట్ ల్యాబ్ ఇన్‌చార్జ్‌లు, వెంకటేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

**-చైర్మన్ గొడిసెల సంధ్యారాణి-రాజా రమేష్**

**టీ మీడియా, జులై 22, రామకృష్ణాపూర్:**క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలను అందించడానికి కృషి చేస్తామని క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ గొడిసెల సంధ్యారాణి-రాజారమేష్ అన్నారు.ఈ సందర్భంగా బుధవారం ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మౌలిక సదుపాయాలపై ప్రధానోపాధ్యాయురాలు వనజ ను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం పాఠశాలలో విద్యార్థులకు నీటి వసతి కోసం నిరుపయోగంలో ఉన్న బోర్ కు మరమ్మత్తులు చేపిస్తామని హామీ ఇచ్చారు.అలాగే వర్షాకాలం కారణం చేత పాఠశాల ఆవరణం బురదమయం కావడంతో విద్యార్థుల సౌకర్యార్థంగా సిమెంట్ యాష్ తో చదును చేపిస్తామని తెలిపారు. త్వరలోనే పాఠశాల గదికి సంబంధించిన కిటికీలు, తలుపులు ఏర్పాటు చేయడంతో పాటు వంట గది విస్తరణకు షెడ్ నిర్మాణ ఏర్పాటుకు తోడ్పాటును అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కృపానందం,బబ్బెర స్వర్ణలత,జక్కనబోయిన కుమార్ పాల్గొన్నారు.

## ఎల్‌వోసి అందజేసిన మున్సిపల్ చైర్మెన్

**టీ మీడియా, జులై 22 పెబ్బేరు:**వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డుకు చెందిన ఎరుకలి చౌడమ్మ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండటంతో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం అందించాలని కోరింది దీనిపై తక్షణమే స్పందించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రెండు లక్షల యాభై వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ ఎల్‌వోసీని మంజూరు చేయించారు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాల మేరకు పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ఎల్‌వోసీ నీ కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలో ఎమ్మెల్యే ముందుంటారని కొనియాడారు సీఎంఆర్ఎఫ్ ఎల్‌వోసీ ద్వారా పేదలకు పెద్ద ఆసుపత్రుల్లో ఉచితంగా మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు ఆపద సమయంలో రూ రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్‌వోసీ మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేగారెడ్డికి అందజేసిన మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్‌కు బాధితురాలి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొంతం దయాకర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడు మాజీ సర్పంచులు వెంకటేష్ సాగర్ సురేందర్ గౌడ్ బుర్రమౌని రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## లక్షల మంది విద్యార్థులు రోడ్డున పడ్డారు. ప్రభుత్వ విప్. ఎమ్మెల్యే.

**టీ మీడియా, జులై 22, పెద్దపల్లి ప్రతినిధి.**విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం ఆటలాడుకుంటోందని మూడు నెలల కిందట నీట్ పరీక్ష లీక్ కావడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు రోడ్డున పడ్డారని ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, వరుస పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న తీరును నిరసిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు హోరెత్తాయి. ఢిఅరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ..ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆధ్వర్యంలో బుధవారం కమాన్ చౌరస్తా వద్ద రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,స్థానిక నాయకులు,యువజన సంఘాల కార్యకర్తలు తరలివచ్చారు.

## ఆర్కేపిలో కాంగ్రెస్ నల్ల బ్యాడ్జీలతో నిరసన

**-ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి**

**టీ మీడియా, జులై 22, రామకృష్ణాపూర్:**మనదేశ భవిష్యత్తు అయిన విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని,పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైందని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్, పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలు, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి దృష్ట్యా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని,పరీక్ష వ్యవస్థపై ప్రజల్లో ఏర్పడిన అనుమానాలను వెంటనే నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పార్లమెంట్‌లో ఈ అంశంపై చర్చ కోరిన ప్రతిపక్ష ఎంపీలను అడ్డుకోవడం, అదుపులోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ ఆర్కెపిలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గుర్రం శ్రీనివాస్, భీమ మల్లేష్,కూతురు ప్రభాకర్, పల్లె రాజు,యాకుబ్ అలీ,మాజీ వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు మహిళా నాయకులు రాజేశ్వరి, పుష్ప,దీప,అనూష,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# చెత్తతో సేంద్రియ ఎరువు తయారీ

-స్వచ్ఛ దమ్మపేటకు ఆదర్శంగా గ్రామపంచాయతీ

**టీ మీడియా, జులై 22,దమ్మపేట :** దమ్మపేట మండలం, గ్రామాల్లో పేరుకుపోయే చెత్తను సమస్యగా కాకుండా సంపదగా మార్చే దిశగా దమ్మపేట గ్రామపంచాయతీ వినూత్నంగా ముందుకు సాగుతోంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులను సమర్థవంతంగా వినియోగిస్తూ తడి, పొడి చెత్తను శాస్త్రీయ పద్ధతిలో వేరు చేసి నాణ్యమైన సేంద్రియ ఎరువును తయారు చేస్తోంది. దీంతో గ్రామంలో పారిశుధ్యం మెరుగుపడటమే కాకుండా రైతులకు సేంద్రీయ ఎరువు అందుబాటులోకి వస్తుండటంతో ఈ కార్యక్రమం ప్రశంసలు అందుకుంటోంది. ప్రతి ఇంటి నుంచి సేకరించే చెత్తను ముందుగా తడి, పొడి వ్యర్థాలుగా వర్గీకరించి డంపింగ్ యార్డులో ఏర్పాటు చేసిన ప్రత్యేక గడుల్లో నిల్వ చేస్తున్నారు. తడి చెత్తను శాస్త్రీయ పద్ధతిలో కుళ్లబెట్టి సేంద్రియ ఎరువుగా మారుస్తుండగా, పొడి చెత్తను రీసైక్లింగ్‌కు అనువుగా వేరు చేస్తున్నారు. దీంతో వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా సాగుతూ పర్యావరణ పరిరక్షణకు కూడా గ్రామపంచాయతీ తన వంతు కృషి చేస్తోంది. గ్రామంలో ప్రతిరోజూ ఇంటింటికీ చెత్త సేకరణ చేపడుతుండటంతో వీధులు పరిశుభ్రంగా మారి గ్రామం ఆహ్లాదకరంగా కనిపిస్తోంది. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించడంతో స్వచ్ఛతపై మంచి ఫలితాలు కనిపిస్తున్నాయని అధికారులు తెలిపారు. ఇటీవలి కాలంలో రసాయనిక ఎరువుల అధిక వినియోగం వల్ల భూసారం తగ్గిపోవడం, పర్యావరణంతో పాటు మానవ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఏర్పడుతున్నాయని గుర్తించిన రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ తయారు చేస్తున్న స్వచ్ఛమైన సేంద్రియ ఎరువు రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని, భవిష్యత్తులో దీనిని మరింత విస్తృత స్థాయిలో అందుబాటులోకి



తీసుకురావాలని అన్నదాతలు కోరుతున్నారు. డంపింగ్ యార్డులో జరుగుతున్న సేంద్రియ ఎరువు తయారీ ప్రక్రియను సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి బండి అనంత్ కుమార్, వార్డు సభ్యులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పర్యావరణ హిత కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, చాట్ల శ్రీనివాసరావు, బత్తుల సాయి, పాల్గొన్నారు.



## నైపుణ్య శిక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు

-ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

**టీ మీడియా, జులై 22, అశ్వారావుపేట:**భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి అవకాశాల కల్పన కార్యక్రమాన్ని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా శిక్షణా కేంద్రాన్ని పరిశీలించిన ఆయన, ప్రభుత్వ లక్ష్యం గిరిజన యువతను ఆర్థికంగా బలోపేతం చేయడమేనని అన్నారు. యువత సమయాన్ని సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, ప్రైవేట్ రంగంలో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే సరైన శిక్షణ అవసరమని సూచించారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల గిరిజన యువత కోసం డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, సెల్ఫ్ ఎంప్లాయిడ్ టైలర్, బ్యూటీ థెరపిస్ట్, కన్సైన్‌మెంట్ బుకింగ్ అసిస్టెంట్, బ్రైడల్ ఫ్యాషన్ అండ్ మేకప్ ఆర్టిస్ట్ కోర్సులతో పాటు ఐటీ స్కిల్స్, ఏఐ, ఫోటోషాప్, అడ్వాన్స్‌డ్ ఎక్సెల్, ఎంఎస్ ఆఫీస్, స్పోకెన్ ఇంగ్లీష్, సాఫ్ట్ స్కిల్స్‌లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి, యూనిఫాం, స్టడీ మెటీరియల్ అందించడంతో పాటు, శిక్షణ పూర్తిచేసిన వారికి ప్రభుత్వ గుర్తింపు పొందిన సర్టిఫికేట్‌తో పాటు ప్రముఖ కంపెనీల్లో 100 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అర్హులైన గిరిజన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల అభ్యర్థులు అశ్వారావుపేట గిరిజన భవన్‌లో సంప్రదించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాహుల్ ఐఏఎస్, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, గిరిజన యువత పాల్గొన్నారు.

## ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం.

**టీ మీడియా,జులై 22, కూసుమంచి:**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ కూసుమంచి మండల కేంద్రంలో బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. తొలుత కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో స్థానిక రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం కు చేరుకున్నారు. అక్కడినుండి ర్యాలీగా బయలుదేరి కేంద్ర ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద పెట్టున్న నినాదాలు చేస్తూ స్థానిక రాజీవ్ చౌక్ సెంటర్ కు చేరుకున్నారు. ధర్నా నిర్వహణ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీక్ తో దేశంలో లక్షలాదిమంది విద్యార్థుల జీవితం ప్రశ్నార్థకమైందని పేర్కొంటూ, అందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్ ,జూకూరి గోపాల్ రావు, ఎండి హఫీజుద్దీన్, కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదాసు ఉపేందర్ రావ్, భారీ వీరభద్రం,చాట్ల పరశురాం, సుధాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, కొండ మహిపాల్, అంతోటి వెంకన్న, గట్టుసింగారం రాధాకృష్ణ, కూసుమంచి గ్రామ సర్పంచ్ కొండ కృష్ణవేణి మహిపాల్, కోక్యతండ సర్పంచ్ హలవత్ వీరన్న, ఎర్రగడ్డ తండ సర్పంచ్ జర్పుల శ్రీను, పాలేరు గ్రామ సర్పంచ్ బానోతు నాగేశ్వరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడామైదానాన్ని ఆక్రమించిన ఇసుక లారీలు



**టీ మీడియా, జులై,22 ,మణుగూరు :**లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్లే గ్రౌండ్ ఇసుక లారీల పార్కింగ్ కేంద్రంగా మారడంతో క్రీడాకారులు, వాకర్స్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.శివాజీనగర్, కొమ్ముగూడెం, గుండ్లసింగారం ఇసుక ర్యాంపులకు వెళ్లే లారీలు గ్రౌండ్‌లోనే నిలిపివేయడంతో క్రీడలు, వాకింగ్, సెంట్రల్ ఫోర్స్ నియామకాల కోసం శిక్షణ పొందుతున్న నిరుద్యోగులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. దీంతో నేతాజీ సుభాష్ చంద్రబోస్ వాకర్స్ క్లబ్ సభ్యులు, క్రీడాప్రియులు సంయుక్తంగా ఇసుక లారీలను అడ్డుకుని, క్రీడామైదానాన్ని వెంటనే ఖాళీ చేయించాలని, భవిష్యత్తులో లారీల పార్కింగ్‌ను అనుమతించవద్దని అధికారులను కోరారు.

## నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

-భద్రాచలం ఎంవీఐ వెంకటపుల్లయ్య

**టీ మీడియా, జులై,22 ,బూర్గంపహాడ్, :** వాహనదారులు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని భద్రాచలం మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య అన్నారు. బుధవారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ప్రధాన రహదారిపై వాహన తనిఖీలు చేపట్టారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు, వాహన ఫిట్‌నెస్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. వాహనాలకు అధిక పవర్ వచ్చే ఎల్ ఈడీ లైట్లు పెడితే ఎదురుగా వచ్చే వాహనదారులకు ఇబ్బందులు తలెత్తి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, వాటిని వాడవద్దని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎస్ఈడీ లైట్లు, ఫాగ్ లైట్లు, అధిక పవర్ బల్బులు పెట్టిన వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు తమ వద్ద తప్పనిసరిగా అన్ని వాహనపత్రాలు ఉంచుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనాలు నడపవద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి వాహనపత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు.



## టేక్మాల్ మండల రోడ్లకు మహర్దశ

మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**టీ మీడియా, జులై 22,టేక్మాల్:** టేక్మాల్ మండలంలోని రహదారుల అభివృద్ధికి సుమారు రూ. 100 కోట్ల నిధులులి కేటాయించడంపై స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు భారీగా నిధులు మంజూరు చేయించిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషికి కృతజ్ఞతగా బుధవారం టేక్మాల్ మండల కేంద్రంలో ఘనంగా పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు.టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... గత కొంతకాలంగా అధ్వాన్నంగా ఉన్న రహదారుల నిర్మాణానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. ఈ నిధులతో మండల పరిధిలోని గ్రామీణ రోడ్ల రూపురేఖలు మారడమే కాకుండా ప్రజల రవాణా కష్టాలు తీరుతాయని ఆనందం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో టేక్మాల్ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్, సర్పంచులు భూమిరెడ్డి, తలారి అవినాష్, బెల్లంపల్లి నవీన్, గుర్రంపల్లి వినీత్ దేవా ప్రసాద్, సిద్దులతో పాటు మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శిలిఅశోక్ రెడ్డిలి, ఆర్టిఏ మెదక్ మల్లారెడ్డిలి పాల్గొన్నారు. జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ యూసుఫ్, షేక్ మజహర్, నాయకులు శ్రీధర్ చారి, సత్యం, మాజీ సర్పంచ్ బిక్షపతి, ఆకులపల్లి పాపయ్య, రవి గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సేవాలా, సాయి శేషు, తలారి అశోక్, ప్రవీణ్, రాజు, కాజా, రవి రెడ్డి, మానయ్యలతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జల్ సంవాద్ క్యాచ్ రైన్ లో మున్సిపల్ కమిషనర్

**టీ మీడియా ,జులై 22 ,ఆత్మకూరు:**వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో అమృత్ 3.0 కార్యక్రమంలో భాగంగా జల్ సంవాద్, క్యాచ్ రైన్ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ఎ. నరేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జి. నాగమణి, వైస్ చైర్మన్ ఎం. శ్రీనివాసులు, వార్డు కౌన్సిలర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. అనంతరం వార్డులో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, డ్రైనేజీలు, రహదారులు మరియు ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి ఇంటిలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసి వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. "క్యాచ్ రైన్-- వేర్ ఇట్ ఫాల్స్ వెన్ ఇట్ ఫాల్స్" కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేసి భూగర్భ జలాలను పరిరక్షించాలని కోరారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఇంటిలోనే తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి మున్సిపాలిటీకి అందించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. వ్యర్థాలను మూలం వద్దనే వేరు చేయడం ద్వారా పరిశుభ్రమైన పట్టణం, శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణ మరియు రీసైక్లింగ్ మరింత సమర్థవంతంగా జరుగుతుందని వివరించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ జి. నాగమణి మాట్లాడుతూ, నీటి ప్రతి బొట్టును సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, వర్షపు నీటి సంరక్షణతో పాటు ప్రతి కుటుంబం వ్యర్థాలను తప్పనిసరిగా వేరు చేసి మున్సిపాలిటీకి అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే స్వచ్ఛమైన, హరిత ఆత్మకూరును నిర్మించగలమని ఆమె పేర్కొన్నారు.వైస్ చైర్మన్ ఎం. శ్రీనివాసులు మాట్లాడుతూ, అమృత్ 3.0 జల్ సంవాద్ కార్యక్రమాల లక్ష్యాలను ప్రతి ఇంటికి చేర్చాలని, వ్యర్థాల విభజనను ప్రతి ఒక్కరూ రోజువారీ అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. అనంతరం కమిషనర్ వార్డులోని పారిశుద్ధ్య పనులు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా,



రహదారులు మరియు ఇతర పౌర సమస్యలను పరిశీలించి, గుర్తించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ జుబేదా బేగం, మున్సిపల్ అధికారులు, వార్డు సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ కాంగ్రె నిరసన

**-ఏదులాపురంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం**

**టీ మీడియా, జూలై 22, ఖమ్మం రూరల్:**పోటీ పరీక్షల లీకేజీలతో దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల, నిరుద్యోగ యువత జీవితాలను నాశనం చేస్తూ, వారి తరపున ప్రశ్నిస్తున్న లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అక్రమంగా అదుపులోకి తీసుకోవడం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసినందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. సత్యనారాయణపురం రాంలీలా ఫంక్షన్ హాల్ నుండి ప్రధాన వీధుల గుండా ప్రదర్శనగా వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... పేపర్ లీకేజీల వల్ల కష్టపడి చదివిన విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుంటే కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ , ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోట వీరభద్రం, ఏదులాపురం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కిషోర్, కాంగ్రెస్ నాయకులు బండి జగదీష్, మద్ది మల్లారెడ్డి, రవి, వీరారెడ్డి, పంతులు, కొప్పుల చంద్రశేఖర్, వీరెల్లి అప్పారావు, వర్గాని శ్రీను, సర్పంచులు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు,స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ఖమ్మం రూరల్ మండల, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

భవిష్యత్తులో కూడా మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా పలువురు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు ఆయనను కలిసి"సార్.. మళ్లీ మీరే రావాలి" అంటూ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.పర్యటనలో భాగంగా పాటిమీద గుంపు గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్,ఆర్ఎంపీ పోతురాజు రమేష్ తండ్రి పోతురాజు కృష్ణయ్య దశదిన కర్మ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే హాజరయ్యారు. కృష్ణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం చీమలపాడు గ్రామానికి చెందిన పాటి కోటయ్య అనారోగ్యంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ధైర్యంగా ఉండాలని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఇటీవల మృతి చెందిన బసవ రాంబాబు నివాసానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే,ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైరా మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ,గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరపు వెంకటాచారి,సొసైటీ వైస్ చైర్మన్,సర్పంచ్ ధారావత్ మంగీలాల్,మాజీ ఎంపీటీసీ ధరంసోత్ శంకర్,మాజీ సర్పంచ్‌లు మాలోత్ కిషోర్, బానోత్ శంకర్,మౌనిక, రాంజీ,మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్,నాయకులు పాటి శ్రీను,అజ్మీర భిక్కులాల్,బానోత్ ప్రసాద్,వీరబాబు,దారావత్ ఫూల్‌సింగ్,ఇస్లావత్ రాజకుమార్,శీలంశెట్టి రాంబాబు,వెంకన్న,పాటి రమేష్,గుగులోతు హరు,భూక్య రాంకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ అరెస్ట్‌పై కాంగ్రెస్ నేతల ధర్నా

భారీ ఎత్తున ధర్నా ఆందోళన కార్యక్రమం నిర్వహించారు స్థానిక సుభాష్ చౌరస్తా వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ లీకేజీలతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును కేంద్ర ప్రభుత్వం నాశనం చేస్తోందని నాయకులు మండిపడ్డారు ప్రజా సమస్యలపై పోరాడుతున్న రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడం కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి నిదర్శనమని ధ్వజమెత్తారు సుభాష్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు చేపట్టిన ధర్నాతో ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు కొంతసేపు అంతరాయం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు వివిధ విభాగాల నాయకులు కార్యకర్తలు యువజన కాంగ్రెస్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టీజీ రెడ్కో డీఈ ఇంట్లో ఏసీబీ సోదాలు

బిల్డింగ్స్, అతని భార్య పేరిట చేస్తోన్న అపార్ట్?మెంట్? నిర్మాణాల గుర్తించినట్లు డీఎస్పీ మాజిద్ అలీఖాన్ వెల్లడించారు.

వందల కోట్ల ఆస్తులు?

డీఈ ముత్యం వెంకటరమణ నివాసంలో పెద్ద మొత్తంలో నగదు, భారీగా బంగారం, వెండి ఆభరణాలు, డైమండ్స్, విలువైన కార్లు, బ్యాంకు లాకర్?లో ఉన్న మొత్తాన్ని అధికారులు లెక్కిస్తున్నారు. బహిరంగ మార్కెట్?లో వందల కోట్ల రూపాయలు ఉండే అవకాశం ఉందని అవినీతి నిరోధక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. సోదాలు రాత్రి వరకు కొనసాగే అవకాశం ఉంది. అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు చెబుతున్నారు.

## గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారితో

అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ దివ్య, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ నిధి రుణాల రికవరీకి ప్రత్యేక కార్యాచరణ

జిల్లాలో స్త్రీ నిధి రుణాల రికవరీ ఆశించిన స్థాయిలో లేదని, మండల స్థాయిలో పెండింగ్ బకాయిలు అధికంగా ఉన్నాయని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా జిల్లాలో స్త్రీ నిధి రుణాల రికవరీ శాతం కేవలం 13.5 శాతం మాత్రమే ఉండగా, రాష్ట్రంలో జిల్లా 31వ స్థానంలో ఉండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి రికవరీ పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి రోజు ఏపీఎంలు, మండల సమాఖ్య అధ్యక్షులు రికవరీ పురోగతిపై నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. మండల స్థాయిలో రోజువారీ సమీక్షలు నిర్వహించి లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని, మెరుగైన పనితీరు కనబరిచిన మండలాలను అభినందిస్తామని, నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై బాధ్యత నిర్ధారణ చేస్తామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా స్త్రీ నిధి డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ, స్త్రీ నిధి రుణాల రికవరీ పెంపు ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మండలాల వారీగా ప్రత్యేక రికవరీ ప్రణాళిక రూపొందించి, వీవోలు, ఏపీఎంలు, మండల సమాఖ్యలు ప్రతిరోజు రికవరీ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. బకాయిలు ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులను వ్యక్తిగతంగా కలిసి రుణాల చెల్లింపుపై అవగాహన కల్పించాలని, అవసరమైతే ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలని సూచించారు.సకాలంలో రుణాలు చెల్లించే సంఘాలను ప్రోత్సహించడంతో పాటు, జాప్యం చేస్తున్న సంఘాలకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించాలని తెలిపారు. అనంతరం జిల్లాలో నిర్మాణంలో ఉన్న వీవో భవనాల పురోగతి, సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకుల స్థాపనకు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి సంబంధిత అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసి మహిళా సంఘాలకు మరింత ఆదాయ వనరులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, డిపిఓ అనూష, అడిషనల్ డిఆర్డిఓ నీలేష్,సంబంధిత అధికారులు, ఏపీఎంలు, మండల సమాఖ్య అధ్యక్షులు, వీవోలు తదితరులు పాల్గొన్నారు.

## ఐరోపాలో ఉద్యోగాల పేరుతో మోసం

పడింది. దంపతులు ఇద్దరూ డైరెక్టర్లుగా ఉన్నట్లు తేలింది. గత ఏడాది సెప్టెంబరు, 25న నమోదు చేయించారు. ఇటీవల విజయవాడలోని సంస్థ కార్యాలయంలో పోలీసులు సోదాలు చేసి ల్యాప్‌టాప్‌లు, ఇతర డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. దీంతో వీరి నెట్‌వర్క్ స్తంభించింది. అయినా నిరుద్యోగులను నమ్మించేందుకు శతవిధాలా ప్రయత్నించారు. తమ నెట్‌వర్క్ హ్యాక్ అయిందని, త్వరలోనే సేవలను పునరుద్ధరిస్తామని సౌజన్య నమ్మించింది. గత ఆరు నెలలుగా వీరు కార్యాలయం అద్దె కూడా చెల్లించడం లేదని తెలిసింది.

## వారాహి నవరాత్రుల్లో గీతార్చన పుస్తకాల పంపిణీ

**టీ మీడియా, జూలై 22 ,పెబ్బేరు:**వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలలో గణపతి హోమం నిర్వహించారు అందులో భాగంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మహిళలకు భక్తులకు లక్ష యువగళ గీతార్చన పుస్తకాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కుటుంబంలోని పెద్దల ప్రవర్తనపైనే ఆధారపడి ఉంటుందని తెలిపారు ముఖ్యంగా మహిళలు టెలివిజన్ సీరియళ్లకు దూరంగా ఉండి భగవద్గీతతో పాటు ఇతర ఆధ్యాత్మిక గ్రంథాలను చదవడం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు తల్లులే పిల్లలకు మంచి సంస్కారం క్రమశిక్షణ ధార్మిక విలువలను నేర్పించే ప్రధాన గురువు బాధ్యతలను నిర్వర్తించాలని నేటి బాలలే రేపటి పౌరులు అనే విషయాన్ని పిల్లలు పెద్దలు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు పంపిణీ చేసిన గీతార్చన పుస్తకాలను ప్రతిరోజూ చదివి ఆధ్యాత్మిక జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి బోయిల చంద్రశేఖర్ జిల్లా ఉపాధ్యక్షులు బసాల వెంకటేశ్వర రెడ్డి జిల్లా సంస్కార శిక్షణ ప్రముఖ్ నాగిరెడ్డి మండల ప్రఖండ అధ్యక్షులు అన్నెని ఆనంద్ విశ్వహిందూ పరిషత్ జిల్లా మండల కమిటీ సభ్యులు ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అన్నదాన కమిటీ సభ్యులు మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు



**టీ మీడియా, డిసెంబర్ 22 ,దేవరకద్ర:**మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్నచింతకుంట మండలం లాల్ కోట ఎక్స్ రోడ్ రాయి చూర్ హైవేపై దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ....నీట్ (నీట్-యూజీ) పేపర్ లీక్ వ్యవహారానికి వ్యతిరేకంగా, ఢిల్లీలో విద్యార్థులకు మద్దతుగా ఆందోళన చేపట్టిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడాన్ని, విచక్షణారహితంగా విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడాన్ని, టియర్ గ్యాస్ ప్రయోగించడానికి నిరసిస్తూ పెద్ద ఎత్తున నిరసన (ధర్నా) కార్యక్రమం నిర్వహించి, దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మోడీ వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేసిన కాంగ్రెస్ శ్రేణులు.అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ...నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలనిక్కు బాధ్యత వహిస్తూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, ప్రధాని మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ , కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు, నీట్ పరీక్షల వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, యువతకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

## నిరుపేదలకు ఆర్థిక భరోసా



**ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కృషి**

**టీ మీడియా, జూలై 22,దమ్మపేట :**దమ్మపేట మండలం, ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందలేని నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) వరంగా మారుతోందని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. బుధవారం దమ్మపేట మండల కేంద్రంతో పాటు లింగాలపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేదలకు అత్యవసర వైద్య చికిత్సల కోసం ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థికంగా ఎంతో ఊరటనిస్తోందన్నారు. వైద్య ఖర్చులతో కుటుంబాలు అప్పుల పాలవకుండా ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో అందుబాటులో ఉండి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు చేరవేయడంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని స్థానిక నాయకులు పేర్కొన్నారు. సీఎం సహాయ నిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమకు ఆర్థిక భరోసా కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నాయకులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాల స్వామి హుండీ నగదు చోరీ

**టీ మీడియా, జూలై 22 , కూసుమంచి:**అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం పాలేరు గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయము లో హుండీ నగదు,ఆలయం లోని గంటలు,అలాగే ఊరి పొలిమేర కట్ట మైసమ్మ తల్లి వద్ద గంటలు చోరీకి కి గురయ్యాయి. బుధవారం ఉదయం ఆలయ హుండీ తెరిచి ఉండడాన్ని, గంటలు చోరీని గుర్తించిన పాలేరు గ్రామస్తులు, మంగళవారం రాత్రి గుర్తుతెలియని ,వ్యక్తులు అపహరించినట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేశారు. సుమారు నాలుగు నెలలుగా హుండీ లెక్కింపు జరగలేదని ఆలయ సంబంధీకులు, గ్రామస్తులు తెలిపారు. ఆలయ హుండీ నగదు,గంటల చోరీ ఘటనపై శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ బత్తుల ఉప్పయ్య దేవాదాయ శాఖ అధికారులకు సమాచారం అందించి, కూసుమంచి పోలీస్ స్టేషన్లో బుధవారం ఫిర్యాదు చేశారు.